

పిల్లల కొరకు బైబిలు

బప ఘమతులు

# క్రైస్తవులను హింసించడం నుండి క్రీస్తును బోధించేవరకు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest
Alastair Paterson

ద త్తత చేస ుకు న్న వారు: Ruth Klassen

అనువాద ము చేసినవారు: Paul Prabhakar P.

స మర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2021 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


ప్రారంభ
సంఘములో
దేవుడు తన ప్రజల
ద్వారా అనేక గొప్ప
కార్యములు
చేశాడు.
ఫిలిప్పు అను పరిచారకుడు
జనసమ్మర్దము గల ప్రాంతములో
యేసును గూర్చి ప్రకటించుచున్నాడు.
దేవుడు అతనిని అరణ్యప్రాంతమునకు
పంపాడు, ఎందుకు?



ఐతియొపీయుల రాణియైన
కందాకే క్రింద మంత్రియైన
ఐతియొపీయుడైన నపుంసకుడు
యెరూషలేము నుండి తిరిగి
వెళ్లుచు ఒక గ్రంథమును
చదువుతున్నాడు. అతడు ఏ
గ్రంథమును చదువుతున్నాడో
నీవు ఊహించగలవా?



దేవుడు
ఫిలిప్పును
ప్రవక్తయైన యెషయా
గ్రంథమును చదువుచు
దానిని అర్ధము చేసుకోలేకపోతున్న
ఆ నపుంసకుని వద్దకు నడిపించాడు.
అతడు ఫిలిప్పును ఆహ్వానించాడు.

దీని అర్ధమేమిటని ఆ నపుంసకుడు ఫిలిప్పును అడిగాడు. అప్పుడు ఫిలిప్పు నోరుతెరచి ఆ లేఖనముల భావమును వివరించి యేసుక్రీస్తును గూర్చి ప్రకటించాడు.





ఈ నపుంసకుడు దేవుని
సందేశాన్ని విశ్వసించి యేసును
దేవుని కుమారునిగా అంగీకరించాడు.
వారు నీళ్లున్న ఒక చోటుకి వచ్చినప్పుడు
ఆ నపుంసకుడు– ఇదిగో నీళ్లు; నాకు
బాప్తీస్మమిచ్చుటకు ఆటంకమేమని ఫిలిప్పును అడిగాడు?

నీవు నీ హృదయములో విశ్వసించిన యెడల రక్షించబడుదువని చెప్పినప్పుడు- నేను యేసు దేవుని కుమారుడని నమ్ముచున్నానని ఆ నపుంసకుడు ఫిలిప్పుతో చెప్పాడు. అప్పుడు ఫిలిప్పు అతనికి నీళ్లలో బాప్తీస్మమిచ్చాడు.



వారు నీటినుండి బయటికి వచ్చినప్పుడు ఫిలిప్పు దేవుని ఆత్మ చేత కొనిపోబడ్డాడు. నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్లాడు. అతడు మరి యెన్నడును ఫిలిప్పును చూడలేదు.



అయితే కొందరు ప్రజలు క్రైస్తవులను ద్వేషించారు. ఫిలిప్పు స్నేహితుడైన స్తెఫను యేసును ప్రకటించినందుకు ఆ అల్లరిమూకల చేతిలో మరణించాడు. తార్సు పట్టణస్థుడైన సౌలు అను యౌవనస్తుడు స్తెఫను చావుకు సమ్మతించాడు. సౌలు క్రైస్తవులను చాలా ద్వేషించాడు.



సౌలు ఇంకను ప్రభువుయొక్క శిష్యులను బెదిరించుటయును హత్యచేయుటకును తనకు ప్రాణాధారమైనట్లు ప్రధాన యాజకుని దగ్గరకు వెళ్లి క్రీస్తును వెంబడించేవారిని బంధించుటకు అధికారమును పొందాడు.





సౌలు తాను క్రైస్తవులను
హింసిస్తున్నాను
అనుకొన్నాడు కాని
వాస్తవానికి తాను దేవుని
కుమారుడైన యేసును
హింసిస్తున్నట్లు
తెలుసుకోలేకపోయాడు.
ఇప్పుడు సౌలును దేవుడు
ఆపాలి, ఎలా?

దేవుడు సౌలును బంధించాడు. సౌలు దమస్కుకు ప్రయాణమై పోవుచుండగా ఆకాశము నుండి దేవుని వెలుగు సౌలుమీద ప్రకాశించినది. సౌలు నేలకు పడి ఒక స్వరమును విన్నాడు.





ప్రభువా, నీవెవడవని సౌలు అడిగాడు. అందుకు ప్రభువు సౌలుతో- నీవు హింసించుచున్న నజరేయుడైన యేసును అని చెప్పాడు. "లేచి పట్టణములోనికి వెళ్లు, నీవేమి చేయవలెనో నీకు బోధింపబడుతుంది అని ప్రభువు సౌలుతో అన్నాడు."

సౌలుతో ఉండిన
మనుష్యులు ఆ స్వరమును
విన్నారుగాని ఏమియు
చూడలేకపోయారు. సౌలు
నేలమీదనుండి లేచి తాను
చూడలేక పోతునట్లు
గ్రహించాడు.
వారు అతనిని
దమస్కులోనికి
నడిపించారు.



సౌలు మూడు దినములు చూపులేక భోజనమేమియు తినలేదు. బహుశా అతడు దమస్కు మార్గములో తాను చూచిన ప్రభువుకు ప్రార్థన చేస్తూ ఉండిఉండవచ్చు.



దేవుడు సమస్తమును ముందుగానే
నిర్ణయించాడు. దమస్కులో అననీయ
అను ఒక శిష్యుడు ఉన్నాడు. ప్రభువు
అననీయను సౌలువద్దకు వెళ్లమని
చెప్పగా అతడు భయపడ్డాడు. కాని
దేవునికి విధేయత చూపి సౌలును
దర్శించి అతని తలపై చేతులుంచి
ప్రార్థించగా సౌలుకు చూపు
తిరిగివచ్చింది. ఇప్పుడు
సౌలు పరిశుద్ధాత్మ
చేత నింపబడ్డాడు.





సౌలు బాప్తీస్మము పొంది
ఆహారము పుచ్చుకొని బలపడ్డాడు.
సౌలుకు ఇప్పుడు శక్తి చాలా
అవసరం. ఎందుకంటే దేవుడు
అతనికి ఒక పెద్ద పనిని
ఇవ్వబోతున్నాడు.

వెంటనే సౌలు వెళ్లి సమాజ మందిరములో
యేసే దేవుని కుమారుడని బోధించడం
మొదలుపెట్టాడు. అది విన్నవారందరూ
విభ్రాంతినొంది - క్రైస్తవులను
హింసించినవాడు ఇతడేకాడా
అని చెప్పుకొన్నారు.
అందును బట్టి
యూదులు
సౌలును
చంపుటకు
ఆలోచించారు.





శత్రువులు సౌలును చంపుటకు
రాత్రింబగళ్లు ద్వారబంధముల
వద్ద కాచుకొనియున్నారు.
అయితే శిష్యులు రాత్రివేళ
అతనిని తీసికొని పోయి
గంపలో ఉంచి, గోడగుండ
క్రిందికి దింపారు.



ఆ దినము నుండి
సంఘమును ఎంతో
హింసించిన సౌలు
క్రీస్తుప్రభువునకు
నమ్మకమైన దాసునిగా
మారిపోయాడు.

క్రైస్తవులను హింసించడం నుండి క్రీస్తును బోధించేవరకు

ఈ కథను మనము బైబిలులో

అపొస్తలుల కార్యములు 8-9 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.